జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 5 అక్టోబర్ 2026
పేజీలు : 8



## మార్లవాయి గ్రామాన్ని సందర్శించిన ప్రముఖ రచయిత అల్లం రాజయ్య



# గిరిజన సహకార సంస్థలో "వివక్ష"



కాసులకు కక్కుర్తి పడుతు న్న అధికారులు

ఉన్నతాదికారుల శోకాజ్ నో టీసులు, ఆదేశాలు బేఖాతరు




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి )** ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా లోని గిరిజన సహకార సంస్థ లో అధికారులు ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. కాసులకు కక్కుర్తి పడి పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలు, ఉత్తర్వులు సైతం బేఖాత రు చేస్తూ వాటిని చెత్తబుట్టలో పడేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. అర్హులకు మొండి చేయిచూ పుతూ అనర్హులకు పెద్దపీట వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక ఇంచార్జి గా ఉన్న ఒక ఉన్నతాధికారి సంస్థను మొత్తం గుప్పిట్లో పెట్టు కుని తన ఆధిపత్యాన్ని చాటుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆఅధికారి తనకు ఉన్న అధికారంతో ఉన్నతాది కారులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అవినీతి అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటు న్న వారికి పెద్దపీట వేస్తూ ఎలాంటి మచ్చలేని వారికి అన్యాయం చేస్తున్నారని బహిరంగంగా ఉద్యోగస్తులు ఆరో పిస్తున్నారు.




## ఎస్ఆర్‌పీ ఏరియాలో సెప్టెంబర్‌లో 4.07 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

నెలవారీ లక్ష్యంలో 99 శాతం సాధన..

గత ఏడాదితో పోలిస్తే 96,797 టన్నుల అదనపు ఉత్పత్తి

ఆరు నెలల లక్ష్యంలో 71 శాతం..

డిస్పాచ్‌లోనూ గత ఏడాదిపై 91 వేల టన్నుల పెరుగుదల

# ఎంటీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

## పరిశుభ్రత, క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం





**మంచిర్యాల, 4,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ (ఎంటీవో) కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంటీవో కార్యాలయ పరిసరాలను పరిశీలించిన ఆయన, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. కార్యాలయ ఆవరణతో పాటు పోలీసు వాహనాల పార్కింగ్ ప్రాంతం, సిబ్బంది విశ్రాంతి బ్యారక్‌లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వ వాహనాల నిర్వహణ, సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యాలయ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. పరిశుభ్రమైన, క్రమబద్ధమైన వాతావరణం పోలీసు సేవల నాణ్యతను, సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని తెలిపారు.

# కోల్ ఇండియా బోనస్ రూ.2,648 కోట్లకు పైగా

## సింగరేణి ఉద్యోగులు, అర్హత కలిగిన రిటైర్డ్ ఉద్యోగులకూ ప్రయోజనం

**మంచిర్యాల, 4,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** కోల్ ఇండియా లిమిటెడ్ 2026 సంవత్సరానికి సంబంధించిన పనితీరు ఆధారిత ప్రోత్సాహక బహుమతి (పీఎల్ఆర్)ను ఒక్కో ఉద్యోగికి రూ. 1,10,250గా నిర్ణయించింది. ఈ నిర్ణయంతో కోల్ ఇండియా పరిధిలోని ఉద్యోగులు, అర్హత కలిగిన రిటైర్డ్ ఉద్యోగులు, అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఉద్యోగులకు కలిపి సుమారు రూ. 2,648.58 కోట్ల మేర చెల్లింపులు జరిగే అవకాశం ఉంది. కోల్ ఇండియా పరిధిలో 2026 ఏప్రిల్ నాటికి 1,99,883 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఉన్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ. 1,10,250 చొప్పున చెల్లిస్తే సుమారు రూ. 2,203.71 కోట్ల ఆర్థిక భారం ఏర్పడుతుంది. 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 మధ్య కాలంలో పదవీ విరమణ చేసిన సుమారు 8,351 మంది అర్హత కలిగిన కోల్ ఇండియా ఉద్యోగులకు కూడా పీఎల్ఆర్ ప్రయోజనం లభించనున్నట్లు నివేదికల్లో ఉన్నాయి .అదేవిధంగా సింగరేణి కాలరీస్‌కు చెందిన సుమారు 35 వేల మంది ఉద్యోగులకు కూడా పీఎల్ఆర్ వర్తిస్తుంది. సింగరేణి ఉద్యోగులకు రూ. 1,10,250 మొత్తాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే సుమారు 32 వేల మంది ఉద్యోగులకు కలిపి దాదాపు రూ. 352.80 కోట్ల చెల్లింపు జరిగే అవకాశం ఉంది. అయితే వాస్తవ చెల్లింపు ఉద్యోగి అర్హత, హాజరు, ప్రోరాటా నిబంధనలు తదితర అంశాల ఆధారంగా మారే అవకాశం ఉంది. రూ. 2,648.58 కోట్ల మొత్తం కూడా అంచనా మాత్రమేనని తెలుస్తోంది. గత ఏడాది 2025లో కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు




రూ. 1,03,000 పీఎల్ఆర్ ప్రకటించగా, ఈసారి ఆ మొత్తం రూ. 1,10,250కు పెరిగింది. 2025లో కోల్ ఇండియా ఉద్యోగులకు రూ. 2,153.82 కోట్లు, సింగరేణి ఉద్యోగులకు రూ. 380 కోట్ల మేర ఆర్థిక భారం ఉన్నట్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ బోనస్ మొత్తం ఉద్యోగుల చేతుల్లోకి రావడంతో బొగ్గు ప్రాంతాల్లో పండుగ సీజన్ వ్యాపారానికి కూడా ఊతం లభించే అవకాశం ఉంది.

**రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఒకేరోజు చెల్లించాలి**

సింగరేణిలో 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 మధ్య కాలంలో వివిధ కారణాలతో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో పాటు ఒకేరోజు పీఎల్ఆర్ బోనస్ చెల్లించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న లు ఆదివారం డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కూడా సంబంధిత ఆర్థిక సంవత్సరంలో సంస్థకు సేవలందించినందున, వారికి పీఎల్ఆర్ ప్రయోజనం విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా పనిచేస్తున్న ఉద్యోగులతో సమానంగా ఒకేరోజు చెల్లింపులు చేపట్టాలని వారు కోరారు.

## నేడు “ ప్రజావాణి” కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 4,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** నేడు మంచిర్యాలలో“ ప్రజావాణి” కార్యక్రమం ఉండదని మంచిర్యాజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లాలో ఈ నెల 5వ తేదీన ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నందున జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, ఈ నెల 12వ తేదీ నుండి యధాతథంగా నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## మొక్కల ప్రాధాన్యత పై అవగాహన కల్పిస్తున్న కమ్మల నరసింహులు సేవలు అభి నందనీయం

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి)** చెట్ల ప్రాధాన్యత, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై వయోవృద్ధుల సమైక్య సంయుక్త కార్యదర్శి, అకోలి గ్రామని వాసి రిటైర్డ్ డిప్యూటీ తాహ సిల్దార్ ,కమ్మల నరసింహులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినంద నీయమని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.ఆదివారం జిల్లా వయోవృద్ధుల సమైక్య భవనంలో కమ్మల నరసింహులను అభినందిస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జోగు రామన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట వారితో పలు క్రీడలలో పాల్గొని క్యారంతో పాటు చెస్ ఆడుతూ వారిని ఉత్సాహ పరిచారు. అనంతరం కార్యక్రమంలో కమ్మల నరసింహులను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందిస్తూనే మరోపక్క మొక్కలపై ప్రేమను చూపడం సంతోషం కలిగిస్తుంది అన్నారు.మొక్కల ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కమ్మల నరసింహులు చేస్తున్న విశేష కృషి అభినందనీయమని జోగు రామన్న పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో ప్రకృతి, మొక్కల పట్ల ఆదరణ తగ్గుతున్న తరుణంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. కమ్మల నరసింహులు ఆధ్వర్యంలో భవిష్యత్‌లో కూడా మొక్కల ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ పై మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని జోగు రామన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవి దాస్ దేశ్ పాండే, శంభో, శశి కాంత్, దయాకర్,శివన్న, కమ్మల కిరణ్, దమ్మాపాల్, కమ్మల రమేష్, గంగాధర్, కులకర్ణి, తో పాటు గ్రామస్తులు గాలి నర్సింగ్, సురేష్, అశోక్, సతీష్, భగవాన్లు దార్విన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ గర్భగుడి నిర్మాణానికి పది లక్షల విరాళం

అమెరికా దంపతుల ఔదార్యం



**జన్నారం,అక్టోబర్4(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయ దంపతులు తమ జన్మభూమిపై మమకారాన్ని చాటుకున్నారు. చింతగూడకు చెందిన చెన్నమాధ వుని రామారాజు – లీలాదేవి ల పుత్రుడు శ్రీధర్ రాజు మహిజా (అమెరికా) దంపతులు జన్నారం మండలంలోని చింతగూడ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ గర్భగుడి నిర్మాణం కోసం రూ. 10,00,116 (పది లక్షల నూట పదహారు రూపాయలు) భారీ విరాళాన్ని అందజేశారు.తమ స్వగ్రామ అభివృద్ధికి, ఆధ్యాత్మిక సేవకు తమ వంతు సహకారం అందించాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందించినట్లు దాతలు తెలిపారు. విరాళం అందజేసిన దాత కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుతూ ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మన ప్రాంతవాసి ప్రీతి ముండే అంతర్జాతీయ స్థాయికి ఎదగడం గర్వ కారణం

ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్





**ఖానాపూర్ అక్టోబర్ 4( ప్రజా జ్యోతి )** అంతర్జాతీయ స్థాయిలో ఖానాపూర్ నియోజకవర్గ ప్రాంత వాసి ప్రీతి ముండే ఎదగడం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకే భారతదేశంలోనే గర్వకారణం అని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు మిస్ ఎర్త్ వాటర్ ఆఫ్ ఇండియా 2026 గాను ఎంపికైన విద్యార్థి ఖానాపూర్ నియోజకవర్గంలోని ఇంద్రవెల్లి మండలం హీరాపూర్ మారుమూల గ్రామానికి చెందిన ముండే ఉట్నూర్ మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ పాఠశాలలో విద్యాభ్యాసం చేయడంతో ఆ పాఠశాల యజమాన్యం ఘనంగా శనివారం రాత్రి సత్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హాజరై ప్రీతి ముండెను అభినందించి ప్రశంసిస్తూ ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులువిద్యారంగం తో పాటు వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు

# "ప్యారడైజ్" సినిమాలో కేసీఆర్ పాత్రకు సందడి





కార్యకర్తలతో కలిసి సినిమా వీక్షించిన మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

**మంచిర్యాల, 4,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని శ్రీనివాస థియేటర్‌లో ఇటీవల విడుదలైన "ప్యారడైజ్" సినిమాను మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్‌కుమార్ కార్యకర్తలు, నాయకులు, కేసీఆర్ అభిమానులతో కలిసి ఆదివారం వీక్షించారు. సినిమాలో కేసీఆర్ పాత్రకు సంబంధించిన సన్నివేశాలు వచ్చిన సమయంలో థియేటర్‌లో అభిమానుల సందడి నెలకొంది. కేసీఆర్ అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా స్పందించడంతో సినిమా ప్రదర్శన సందర్భంగా సందడి వాతావరణం కనిపించింది. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, నడిపెల్లి విజిత్‌కుమార్ కార్యకర్తలు, నాయకులతో కలిసి సినిమా వీక్షిస్తూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# రైతులకు కనీసం 12 గంటల కరెంటు కూడా ఇవ్వలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



కరెంటు కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు

మాజీ మంత్రిజోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి)** గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తూ పంట ల సాగుకు, ఎరువులకు పూర్తి సహకారం అందించిందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనీసం 12 గంటల విద్యుత్ ను కూడా నిరంతరాయంగా అందించకుండా కరెంటు కోతలకు గురిచేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.శ నివారం రైతుల పక్షాన బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జి ల్లా విద్యుత్ శాఖ అధికారి జాదవ్ సుభాష్‌ను కలిసి వి నతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు కరెంటు కోతల కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారికి వివరించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో విద్యుత్ కోతలు పెరిగిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటల కు సాగునీరు అందించేందు కు అవసరమైన సమయం లో విద్యుత్ సరఫరా లేకపో వడంతో పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవ సాయ రంగానికి 24 గంటల విద్యుత్ అందించడంతో పా టు వ్యవసాయ బోర్లకు మీ టర్లు ఏర్పాటు చేసే కేంద్ర ప్ర భుత్వ విధానాన్ని వ్యతిరేకిం చిందని జోగు రామన్న గుర్తు చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాకు అధిక ప్రా ధాన్యత ఇచ్చిందన్నారు.విద్యుత్ వినియోగంపై అధి కారులు చెబుతున్న గణాంకాలపై కూడా ఆయన ప్రశ్న లు సంధించారు. గత ఏడాది సుమారు 12 వేల మెగా వాట్ల విద్యుత్ వినియోగం ఉండగా, ప్రస్తుతం విద్యుత్ వినియోగం 19 వేల మెగా వాట్లకు చేరిందని, అధికారులు చెబుతున్నారని, ఈ గణాంకాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం, అధికారులపై ఉన్న ఒత్తిడిని అర్థం చేసుకోవచ్చని అన్నారు. జైనథ్ మండలంలో వ్య వసాయం అధికంగా కొనసా గుతోందని, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వం జైనథ్‌లో 33 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేసిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్‌స్టేషన్ ఏర్పాటులో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమై న ఐదు ఎకరాల భూమిని అందించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ పనులు ముందుకు సాగకపోవడం బాధాకరమన్నారు.వెంటనే అధికార యంత్రాంగంపై ఒత్తిడి పెంచి 33 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు కు చర్యలు చేపట్టేలా ఒత్తిడి పెంచుతామన్నారు.రైతులకు నిరంతరా యంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు జైనథ్ సబ్‌స్టేషన్ నిర్మా ణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, లేనిపక్షంలో రై తుల తరఫున ఆందోళనలను ఉధృతం చేస్తామని జోగు రామన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వెనగంటి ప్రకాష్, గంద్రత్ రమేష్,సేవ్వా జగదీష్, మె ట్టు ప్రహ్లాద్, కొమ్రం రాజు, కన కరమణ, అన్నెలా వసంత్, దమ్ము పాల్, అనిల్,అడప తిరుపతి, బట్టు సతీష్, దివి టి రాజు,కిరణ్ తన్వీర్ సాయి తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఎండోమెంట్ సెల్ ధార్మిక తెలంగాణ రాష్ట్రకమిటీ జెయింట్ కన్వీనర్ గా నందయ్య



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)**భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ (దార్మిక) తె లంగాణ రాష్ట్ర కమిటీ తర పున ఆదిలాబాద్ జిల్లాకు జాయింట్ కన్వీనర్‌గా బొజ్జ వార్ వీర నందయ్యను నియ మించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర బిజెపి దార్మిక సెల్ కన్వీనర్ అన్న వజ్జల సూర్య ప్రకాష్, కో కన్వినర్ నిరంజన్ దేశాయ్‌లు ఒక నియా మక పత్రం వీరనందయ్యకు అందజేశారు. ఈ నియామ కం 2026 జూలై 8 వ తేదీ నుంచి పదవిలో కొనసాగ నున్నారు. బిజెపి సిద్ధాంతా లకు, ఆదర్శాలకు, అట్లే ఎండో?సెల్ నియమాలు, నిబం ధనలకు లోబడి, నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత, చిత్త శుద్ధితో వ్యవవహరిస్తారని, సహచర కార్యకర్తలను, సీనియర్లను గౌరవంగా చూసుకోగలరని అలాగే బి జెపి పార్టీ ఇతర కమిటీలు, మోర్చాలు, సెల్స్‌తో కల్సి మీ జిల్లా పార్టీ అధ్యక్షుల సహకారంతో పార్టీ అన్ని కార్య క్రమంల లో చురుకుగా పాల్గొంటారని, మీ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను గుర్తించి, ఉద్య మాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసి,అన్ని వర్గాలలో, ప్రాంతాలలో పార్టీని మరింత విస్తరణ చేయుటకు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు అని యామక పత్రంలో పేర్కొ న్నారు.

## సోమవారం జిల్లా ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి సోమవారం నిర్మల్ జిల్లాలో నిర్వహించనున్న స మావే శానికి జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాల్సి ఉన్నందున, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన జిల్లా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.మంత్రి సమావేశానికి జిల్లా అధికారులు హాజరు కావాల్సిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొ న్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.అయితే, మండల స్థాయిలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు తమస మస్యలు, వినతులను ఆయా మండలాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాల్లో సంబంధిత అధికారులకు సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు.

## ఎస్ఆర్‌పీ ఏరియాలో సెప్టెంబర్‌లో 4.07 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

**నెలవారీ లక్ష్యంలో 99 శాతం సాధన..**
**గత ఏడాదితో పోలిస్తే 96,797 టన్నుల అదనపు ఉత్పత్తి**
**ఆరు నెలల లక్ష్యంలో 71 శాతం..**
**డిస్పాచ్‌లోనూ గత ఏడాదిపై 91 వేల టన్నుల పెరుగుదల**

**మంచిర్యాల, 4,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా (ఎస్ఆర్‌పీ) 2026--27 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ నెలలో బొగ్గు ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపు, బొగ్గు రవాణా (డిస్పాచ్)లో తన పనితీరును నమోదు చేసింది. ఏరియా పనితీరు నివేదిక ప్రకారం సెప్టెంబర్-2026లో మొత్తం 4,10,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 4,07,215 టన్నుల ఉత్పత్తి సాధించి 99 శాతం లక్ష్యాన్ని చేరుకుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో 3,10,418 టన్నుల ఉత్పత్తి నమోదు కాగా, ఈ ఏడాది అదే నెలలో 96,797 టన్నుల అదనపు ఉత్పత్తి నమోదైంది. సెప్టెంబర్ నెలలో ఎస్ఆర్‌పీ ఓసీ-2 అత్యుత్తమ పనితీరు కనబరిచింది. 2,20,000 టన్నుల లక్ష్యానికి గాను 2,50,651 టన్నులు ఉత్పత్తి చేసి 114 శాతం సాధించింది. ఆర్కే-6, ఆర్కే-7లు 101 శాతం చొప్పున, ఆర్కే-ఎన్‌టీ 107 శాతం, ఎస్ఆర్‌పీ-1 106 శాతం లక్ష్యాన్ని సాధించాయి. మరోవైపు ఎస్ఆర్‌పీ 3, 3ఏ 94 శాతం, ఆర్కే-5 86 శాతం, ఐకే-1ఏ 88 శాతం, యూజీ మైన్స్ 95 శాతం సాధించగా, ఐకే ఓసీపీ 60 శాతంతో వెనుకబడింది. ఓసీ టోటల్‌గా 2,90,000 టన్నుల లక్ష్యానికి గాను 2,92,745 టన్నులు సాధించి 101 శాతం నమోదు చేసింది.

**ఆరు నెలల్లో 19.46 లక్షల టన్నుల ఉత్పత్తి....**

2026 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఎస్ఆర్‌పీ ఏరియాకు 27,31,500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ఉండగా, 19,46,474 టన్నుల ఉత్పత్తి మాత్రమే నమోదైంది. దీంతో 71 శాతం లక్ష్య సాధన జరిగింది. గత ఏడాది ఇదే కాలంలో 27,00,767 టన్నుల ఉత్పత్తి ఉండగా, ప్రస్తుత ఏడాది 7,54,293 టన్నుల లోటు నమోదైంది. అక్టోబర్ నెలకు 5,35,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి మొత్తం 64,30,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఎస్ఆర్‌పీ ఏరియా నిర్దేశించుకుంది. ఆగస్టులో 3,30,307 టన్నుల ఉత్పత్తి కాగా, సెప్టెంబర్‌లో 76,908 టన్నుల పెరుగుదల నమోదైంది.

**ఓబీ తొలగింపులో 83 శాతం.....**

సెప్టెంబర్ నెలలో ఓవర్‌బర్డెన్ (ఓబీ) తొలగింపునకు 36.02 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యం ఉండగా, 30.05 లక్షల క్యూబిక్ మీటర్లను తొలగించి 83 శాతం లక్ష్యాన్ని సాధించింది. ఎస్ఆర్‌పీ ఓసీ-హెచ్‌సీపీఎల్ 9.02 లక్షల లక్ష్యానికి గాను 10.12 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 112 శాతం, ఎస్ఆర్‌పీ ఓసీ-సుషీ 12 లక్షల




లక్ష్యానికి గాను 12.86 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 107 శాతం నమోదు చేశాయి. ఎస్ఆర్‌పీ ఓసీ మొత్తం 21.02 లక్షల లక్ష్యానికి గాను 22.98 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 109 శాతం సాధించింది. అయితే ఐకే ఓసీ-వరాహా 15 లక్షల లక్ష్యానికి గాను 6.65 లక్షల క్యూబిక్ మీటర్లు, ఐకే ఓసీ-ఎన్‌సీసీఎల్ 15 లక్షల లక్ష్యానికి గాను 7.07 లక్షల క్యూబిక్ మీటర్లు మాత్రమే సాధించాయి. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఓబీ తొలగింపులో 115.79 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 107.39 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 93 శాతం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 20.87 లక్షల క్యూబిక్ మీటర్ల వ్యత్యాసం నమోదైంది.

**డిస్పాచ్‌లోనూ పెరిగిన పనితీరు**

సెప్టెంబర్ నెలలో ఎస్ఆర్‌పీ ఏరియా నుంచి బొగ్గు డిస్పాచ్ మొత్తం 4,10,267 టన్నులుగా నమోదైంది. ఇందులో రైలు మార్గం ద్వారా 3,38,274 టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 23,994 టన్నులు తరలించినట్లు పనితీరు నివేదికలో పేర్కొన్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లో 3,19,267 టన్నుల డిస్పాచ్ ఉండగా, ఈ ఏడాది 91,001 టన్నుల పెరుగుదల నమోదైంది. ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు రైలు మార్గం ద్వారా 18,40,585 టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 1,39,606 టన్నులు కలిపి మొత్తం 19,80,191 టన్నుల బొగ్గు డిస్పాచ్ జరిగింది. ఈ కాలంలో 482 రేకులు వినియోగించారు. గత ఏడాది ఇదే కాలంలో 27,98,699 టన్నుల డిస్పాచ్‌తో పాటు 693 రేకులు నమోదయ్యాయి. దీంతో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 8,18,508 టన్నుల డిస్పాచ్ లోటు, 211 రేకుల తగ్గుదల నమోదైంది. ఆగస్టు-2026లో 3,50,801 టన్నుల డిస్పాచ్ జరగగా, సెప్టెంబర్‌లో 59,466 టన్నుల మేర పెరిగింది. నెలవారీ పనితీరులో ఉత్పత్తి, డిస్పాచ్ మెరుగుపడినప్పటికీ, ఆరు నెలల సమీకృత లక్ష్యాల్లో ఉన్న లోటును పూడ్చేందుకు రానున్న నెలల్లో ఉత్పత్తి, ఓబీ తొలగింపు, డిస్పాచ్‌పై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## మంచిర్యాల జిల్లా పాదయాత్రికులకు హరీశ్‌రావు ఆత్మీయ పలకరింపు

**మంచిర్యాల, 4,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి రావాలని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌లోని కేసీఆర్‌ను కలిసేందుకు పాదయాత్రగా బయలుదేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం సిద్దిపేట సమీపానికి చేరుకున్నారు. తెలంగాణ ఫిలిం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పుస్కూర్ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో అక్టోబర్ 1న ప్రారంభమైన ఈ పాదయాత్ర కొనసాగుతోంది. సిద్దిపేట సమీపంలో పాదయాత్ర చేస్తున్న కార్యకర్తలను అటుగా వెళ్తున్న సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గమనించి వారిని ఆపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంచిర్యాల నుంచి పాదయాత్రగా వస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన కార్యకర్తలతో ఆత్మీయంగా మాట్లాడారు. అనంతరం వారిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి



తీసుకెళ్లి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రికుల కు అవసరమైన సౌకర్యాలు, ఏర్పాట్లు కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు చూపిన ఆప్యాయత పట్ల పాదయాత్రికులు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక సమస్యలపై సంస్థ ఆర్థిక స్థితిని తెలియజేయకుంటే ఆందోళనలు తప్పవు

**యూనియన్ ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి**

**ఆర్కే న్యూటెక్ పిట్ కమిటీ ఎన్నిక**

**మంచిర్యాల, 4,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సంస్థ ఆర్థిక పరిస్థితి, లాభనష్టాలు, అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల వినియోగంపై యాజమాన్యం వెంటనే స్పష్టత ఇవ్వాలని, లేనిపక్షంలో గనులపై ఆందోళనలు చేపట్టక తప్పదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి హెచ్చరించారు. ఆదివారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే న్యూటెక్ గనిపై కస్తూరి చంద్రశేఖర్ అధ్యక్షతన నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ ఉప ప్రధాన కార్యదర్శి ఏనుగు రాజేందర్ నూతన పిట్ కమిటీని ప్రకటించారు. పిట్ కార్యదర్శిగా పెరుకు సదానందంతో పాటు నూతన కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా యూనియన్‌లో చేరిన అనిల్‌కుమార్, గోలేటి కుమార్, జనగాం అనిల్, ఆరుకొండ బాలకృష్ణలకు కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా సంస్థ అభివృద్ధి కోసం యాజమాన్యం అధికారికంగా నిధులు కేటాయిస్తున్నప్పటికీ, ఆ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలేమిటో, సంస్థకు ఎంత మేర లాభాలు వచ్చాయో కార్మికులకు వెంటనే తెలియజేయాలని డిమాండ్ చేశారు. సంస్థ ఆర్థిక పరిస్థితిపై పారదర్శకత లేకపోతే కార్మికుల్లో అనుమానాలు పెరుగుతాయని, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గత కొన్ని నెలలుగా నిర్వహించని మెడికల్ బోర్డులను ఇటీవల నిర్వహిస్తూ, కాళ్లు కోల్పోయినవారు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు సూపర్‌వైజర్ సిబ్బందికి సైతం సర్వీస్‌లో జనరల్ మజ్దూర్‌గా ఫిట్ ఇవ్వడం సరికాదన్నారు. అలాంటి కార్మికులందరికీ వెంటనే రీమెడికల్ నిర్వహించేలా నిబంధనలు, సర్క్యులర్‌లో మార్పులు చేయాలని కోరారు. సంస్థ లాభాల వాటాను ప్రకటించే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికుల చిరకాల కోరిక అయిన సొంతింటి కలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వివిధ సంస్థల వద్ద ఉన్న బకాయిలను వెంటనే చెల్లించేలా సంబంధిత సంస్థలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ గత నెలలో చేసుకున్న ఒప్పందాలను పదేపదే ప్రస్తావించడం తప్ప, వాటిపై సర్క్యులర్లు జారీ చేయించేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురాకపోవడం సరికాదన్నారు. తమను అధికారంలోకి తీసుకువచ్చిన టీబీజీకేఎస్‌ను విమర్శిస్తూ కాలం వెళ్లదీయడం తప్ప కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందించలేని పరిస్థితికి తీసుకువచ్చారని విమర్శించారు. వామపక్ష భావజాలంతో ఉన్న యూనియన్‌కు అధికార దాహం తగదని, గుర్తింపు కాలపరిమితి ముగిసినందున అన్ని యూనియన్లను గుర్తించేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువస్తే కార్మికుల నుంచి పూర్తిస్థాయి మద్దతు లభిస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో ఏఐటీయూసీ ప్రధాన ప్రతిపక్షంగా ఉంటుందని భావించిన కార్మికుల ఆశలపై నీళ్లు చల్లే విధంగా టీబీజీకేఎస్ మద్దతు ఇచ్చిందని, ఇప్పుడు ఇరు సంఘాలు పరస్పరం విమర్శించుకుంటూ మళ్లీ కార్మికుల ముందుకు వస్తున్న తీరును కార్మికులు గమనించాలని సూచించారు. ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న ఐఎన్‌టీయూసీ కార్మిక సమస్యలపై



పదేపదే వినతిపత్రాలు ఇస్తూ, సమస్యల పరిష్కారానికి సానుకూలత ఉందని చెప్పడమే తప్ప ఆచరణలో సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. ప్రభుత్వ, యాజమాన్య సంఘాలు కలిసి సంస్థను అధోగతి వైపు తీసుకెళ్తున్నాయని విమర్శించారు.

**నూతన పిట్ కమిటీ**

ఆర్కే న్యూటెక్ పిట్ కమిటీ కన్వీనర్‌గా జోర్క వెంకటేష్, పిట్ ఇన్‌చార్జిగా ముచ్చకుర్తి రమేష్, పిట్ సెక్రటరీగా పెరుకు సదానందం, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా అరిగే సందీప్, ఆర్గనైజర్‌గా వెన్నెల దేవి తిరుపతి, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జిగా బాలకృష్ణ, సి-రిలే ఇన్‌చార్జిగా కర్ని నవీన్, జనరల్ అసిస్టెంట్ ఇన్‌చార్జిగా అభిలాష్, మీడియా ప్రతినిధిగా మిల్కురి రవికుమార్, కోల్ కటింగ్ ఇన్‌చార్జిగా అంకం లింగమూర్తి, సపోర్ట్‌మెన్ ఇన్‌చార్జిగా కోకిస అనిల్‌ను ఎన్నుకున్నారు. పిట్ కమిటీ సభ్యులుగా ఇజ్జగిరి ప్రతాప్, తెల్లం పుల్లారావు, నునేటి శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులుగా వెంగల శ్రీనివాస్, మేడిపల్లి శ్రీనివాస్, వెంకటరెడ్డి, సంఘం రాజయ్యతో పాటు పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అక్టోబర్ రెండో వారంలో పత్తి కొనుగోళ్లు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి)** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అక్టోబర్ రెండో వారంలో పత్తి కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజేర్షిషా తెలిపారు. ఆదివారం ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా పరిశీలించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి సమీక్షించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లను అక్టోబర్ రెండోవారంలో ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా తెలిపారు. సీసీఐ ఆధ్వర్యంలో కొనుగో ళ్లకు సంబంధించిన తేదీని త్వరలో ఖరారు చేసి రైతు లకు సమాచారం అందిస్తామని పేర్కొన్నారు. పత్తి కొ నుగోళ్ల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఆదిలా బాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్‌లతో కలిసి వ్యవసాయ మార్కెట్ యార్డును పరి శీలించారు. ఈ సందర్భంగా శిథిలావస్థకు చేరిన భవనాలు, తూకం యంత్రాలు, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. రైతులకు అవస రమైన మౌలిక వసతులు, పత్తి కొను గోళ్ల సమయంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి అధికా రులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ ఏడాది ఏఈఓలకు కూడా తేమ నిర్ధారణ యంత్రాలను అందుబాటులో ఉంచామని, రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురావడానికి ముందే



తేమ శాతంపై అనుమా నాలను సమీపంలోని ఏఈ ఓ ల వద్ద నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. అలాగే మహారా ష్ట్రలోని కిన్వట్, మహోర్ ప్రాంతాల రైతుల కోసం ప్ర త్యేకంగా జిన్నింగ్ మిల్లుల ను ఏర్పాటు చేస్తున్నామని, మహారాష్ట్ర రైతులు తమకు కేటాయించిన మిల్లుల నిల్వసామర్థ్యానికి అనుగుణం గానే పత్తిని తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం రోడ్డు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో పత్తి రైతులు, వా హనదారులు రాంపూర్ రోడ్డు మీదుగా వ్యవసాయ మార్కెట్‌కు రావాలని సూచించారు. మార్కెట్‌లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేప ట్టాలని పోలీసు యంత్రాం గాన్ని ఆదేశించారు. పత్తి కొ నుగోళ్లను రైతులకుఅను కూలంగా, పారదర్శకంగా నిర్వహించేందు కు అధికారులు, మార్కెట్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తారని



తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ మార్కెట్‌లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కల గకుండా అన్ని ఏర్పాట్లు చే స్తున్నామని తెలిపారు. రైతులు మార్కెట్‌కు వచ్చిన స మయంలో భోజన వసతి, తాగునీటి సౌకర్యం కల్పిం చనున్నట్లు, ముఖ్యంగా మహిళా రైతుల కోసం ప్రత్యేక మరుగుదొడ్ల ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సమా చారం, సహాయం అందించేందుకు హెల్ప్‌డెస్క్‌తో పా టు డిజిటల్ డిస్‌ప్లేను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతేడాది తూకం తదితర అంశాల్లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీ సుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డీఎంఓ గజానంద్, సెలక్షన్ గ్రేడ్ విఠల్, మా ర్కెట్ డైరెక్టర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రైతులకు తగిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## రైతుల సమస్యలపై అదనపు కలెక్టర్‌ను కలిసిన మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి)** పత్తి, సోయాబీన్‌ను ఎమ్మె స్పీ కు పారదర్శకంగా కొను గోలు చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా తగినన్ని కొ నుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న కోరారు. ఈ మేరకు అడిషనల్ కలెక్ట ర్ చిత్రును జెసి క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి జోగు రామన్న కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందు లపై వివరాలు తెలుసుకుని, నిర్ణీత సమయానికి విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ జోగు రామన్న జిల్లా విద్యుత్ శాఖ అధికారి జాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేసి పలు సమస్యలను వి న్నపించారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం చేస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొ నుగోలు చేశామని అన్నారు. 20 శాతం మైచర్ ఉన్నా కొ నుగోలు చేయడం జరిగింద న్నారు. వ్యవసాయ రైతు సమస్యలపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే దృష్టి సారించడంలో విఫలమవుతున్నారన్నారు. ఈ నెల 12వ తేదీన పత్తి కొనుగోలను ప్రైవేట్ పరంగా చేసేందుకు ముందుకు రాగా సీసీఐ కాటన్ కార్పొ రేషన్ కూడా ఇదే 12న కొ నుగోలు జరిపేలా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే కేంద్రం సం స్థతో కొనిపించేందుకు ముం దుకు రావాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కమిషన్ కోసం ఎంపీ, ఎమ్మెల్యే ఆరా టం మాని రైతులకు అండ గా నిలవాల్సిన సమయం లో ప్రైవేట్ మీటింగులకు హాజరు కాకవడం సమంజ సంకాదన్నారు. గతంలో పత్తి, సోయా కొనుగోళ్లలో ఆదిలాబాద్ రైతాంగం ఎదురుకుంటున్న ఇబ్బందుల పై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టి 12 క్వింటాళ్లు పత్తి, 10 కుంటలు సోయా కొనేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం జరిగిందన్నారు.రైతుల పంటలు కొనేవరకు బి ఆ ర్ ఎస్ పార్టీ వారికి అండగా నిలిచిందని గుర్తు చేశారు. 20% మైచర్ ఉన్నా గత ప్రభుత్వం కొనుగోలు చేసేలా ముందుకొచ్చింది అన్నారు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్లో ప్రధాన సమస్య ఓటీపీ విధానం పై బి ఆర్ ఎ స్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్ట ర్లను కలిసి రైతుల ఎదుర్కొంటున్న సమస్యను వివ రించగా ఓటిపి విధానాన్ని ఎత్తివేస్తూ ఇంటి యజమా నితో కొనిపించడం జరిగిందన్నారు. ఇలాంటి సమస్యలు రైతులకు పునరావృతం కాకుండా జిల్లా అధికారులుప్ర జాప్రతినిధులు ముందస్తు గానే అప్రమత్తం కావాలని జోగు రామన్న డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల ప క్షాన అండగా ఉంటూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని హెచ్చరించారు రైతుల పంటలు పూర్తిగా కొనేవరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పా ర్టీ నిలబడుతుంది అన్నారు. కొనుగోళ్ల కోసం వర్షాల్లో నిల బడి జిల్లా రైతులు ప్రాణా లు కోల్పోవడం బాధ కలిగిం చిందన్నారు. ఇలాంటి సంఘ టనలు పునరావృతంకాకుండా ప్రభుత్వం మేల్కోవాలి అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ కొనుగోలు కాంటలు ఉంటేనే ప్రైవేటు రంగ సంస్థలు పంటలను కొనేందుకు ముందుకు వస్తాయని జోగు రామన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వెన గంటి ప్రకాష్, మాజీ మార్కె ట్ చైర్మన్ లు మెట్టు ప్రాహ్లా ద్, కుమ్ర రాజు, గంద్రత్ ర మేష్, మార్శెట్టి గోవర్ధన్, సే వ్వా జెగదిస్, శాంతోష్ రెడ్డి, కౌన్సిలర్లు ఆత్రం వెంకటేష్, అన్నెలా వసంత్, అనిల్, దమ్మాపాల్, బట్టు సతీష్, అడప తిరుపతి, బాలాజీ, దివిటి రాజు, దేవన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 500 దేవాలయాల ప్రతిష్ట గావించిన వేద పండితులు వాసుదేవ చారి దంపతులకు





## విల్లి పుత్తూర్ శరగోపం రామానుజ జీయర్ స్వామి చేతుల మీదుగా సత్కారం

**ఖానాపూర్ అక్టోబర్ 4( ప్రజా జ్యోతి )** తమిళనాడుకు చెందిన ఆధ్యాత్మికవేత్త విల్లి పొత్తుర్ శరగోపం రామానుజజీయర్ స్వామి జిల్లాలోని పలు ఆలయాల సందర్శన నిమిత్తం రెండు రోజులపాటు సందర్శించారు భక్తులకు భగవన్నామ స్మరణ ఆధ్యాత్మిక సనాతన ధర్మం గురించి బాషించి మంగళ శాసనాలు అందించిన సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ పురోహితులు వేద పండితులు సిద్ధాంతకర్త 500 నూతన దేవాలయాలకు ప్రతిష్టాపన గావించిన పండితారాదులు చక్రపాణి వాసుదేవా చారి పద్మ దంపతులకు జీయర్ స్వామి చేతుల మీదుగా శనివారం రాత్రి ఘనంగా సత్కరించారు భగవత్ ఆరాధనలో అర్ద శతాబ్దానికి పైగా అర్చకులుగా పురోహితులుగా సిద్ధాంతకర్తగా వాస్తు వేత్తగా సంగీత విధ్వంసులు హరికథ పితామహులుగా పలు రకాల ఆధ్యాత్మిక చింతనలో గడిపిన వాసుదేవా చారి దంపతులను మాచే సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నామని విరిని ఆదర్శంగా తీసుకొని కుమారుడు చక్రపాణి నరసింహమూర్తి అదే వృత్తిలో కొనసాగుతూఅనేక దేవాలయాల ప్రతిష్టలు వార్షికోత్సవాలు చేసుకుంటూ వారసత్వాన్ని నిలిపిన మూర్తిని అభినందించారు మానవ జీవితంలో అత్యంత అండ దైవమేనని దైవత్వాన్ని పెంపొందించుకోవడానికి యువత చెడు వ్యసనాలు మాని భగవత్ ఆరాధన చేసుకుంటూనే విద్యావంతులై వివిధ స్థాయిలో వెలుగొందాలని శతగోపముని రామానుజ జీయర్ స్వామి ఆకాంక్షించారు ఈ సత్కార కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ కౌన్సిలర్ బొప్పారపు సత్యవతి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ అల్లాడి వెంకటేశ్వర్లు సకారాం శ్రీనివాస్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కుమార్ వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు అడగట్ల రాజన్న వేన్నం అంజయ్య సుధాకర్ బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ సి.అనిల్ బాబు మాజీహిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ కుమారం రామానుజాచారి మంత్రరాజ్యం దేవేందర్ జీయర్ అనుచర భక్తాగ్రేసరులు తిరుమలమానస వేణు, శనిసిగల్ సంపత్ కుమార్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు

## జన విజ్ఞాన వేదిక నూతన కార్యవర్గం ఏర్పాటు




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,( ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ పట్టణంలోని గజిటెడ్ నెంబర్ వన్ హై స్కూల్ లో ఆదివారం జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ మహా సభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్ పాల్గొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సామల వీరన్న, కంటె నర సయ్య, అనుముల దయాకర్ అధ్యక్షులుగా కత్తి శ్రీధర్ బాబు, ప్రధాన కార్యదర్శిగా మెస్రం రాజు, కోశాధికారిగా ఆత్రం సంతోష్, అసోసియే ట్ ప్రెసిడెంట్ గా నాంపల్లి కవిత,ఉల్లెంగుల గంగన్న, ఎలగుర్తి శ్రీనివాస్, పన్నాల సంజీవరెడ్డి, మాసూల ప్రశాంత్, కేంద్రే బాలాజీ, సెక్రట రీగా ఆడే జవేందరూ లంక నారాయణ, భాస లింగన్న, సెర్ల గంగయ్య,సబ్ కమిటీ కన్వీనర్లుగా విద్యా కమిటీ దండ నాయక్ ఉమాకాంత్, ఆరోగ్య కమిటీ:– ఈ రమణ చారి ,చెకుముకి:– కాప్రే ప్రేమ కుమార్, ఎన్విరా న్మెం టల్:– గుమ్మడి సురేష్ , శాస్త్ర ప్రచార కమిటీ:– బెడు ద్కర్ సంతోష్ కుమార్, క ల్చర్:–పెంటపర్తి ఉషన్న, స మత:– బిస్మృష్టి, సోషల్ మీడియా:– వేముల నాగ రాజు , సోషల్ జస్టిస్ గా కు మ్మరి సత్యనారాయణ, ఆ డిట్ కమిటీ నిమ్మల లింగారె డ్డి ఎన్నికైనట్లు రాష్ట్ర పరిశీ లకులు నూతుల రవీందర్ తెలిపారు.

## ఆదిలాబాద్‌లో ప్రశాంతంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలు

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరం లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొ సైటీ జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. గతంలోనే సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి, సుమారు 4,000 మంది ఓటర్లతో ఎన్‌రోల్‌మెంట్ పూర్తి చేశామని తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణ కోసం జెడ్పీ సీఈఓను ఎన్నికల అధికారిగా, ఏసీ ఎస్టీవో ను అబ్జర్వర్‌గా నియమించామని, మొత్తం 15 పోస్టుల కోసం 46 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ కొనసాగిందన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద 10 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించామని, తాము సైతం స్వయంగా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వెల్లడించారు. 15 మంది విజేతల నుండి వివిధ హోదాలకు ఎన్నికలు జరిపి రాత్రి కల్లా పూర్తి స్థాయి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తా మని స్పష్టం చేశారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రెడ్ క్రాస్ జిల్లా కమిటీ పూర్తి రూపం దాల్చడం ద్వారా ఇక పై జిల్లాలో రక్తదాన శిబిరాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య, వ్యవసాయ రంగాలపై విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి మార్గం సుగమమవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ రాజేశ్వర్, జెడ్పీ సీఈవో రవి, మెప్మా పీడీ రాజు, అభ్యర్థులు, సభ్యులు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)** అప్పుడే నీటి కష్టాలు ప్రా రంభమయ్యాయి. ఇంకా వర్షాకాలం పూర్తికాకముందే నీటి ఇబ్బందులు ఎదురవు తున్నాయి. లెనినో ప్రభావం వల్ల ఈ ఏడాది తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొనే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఇప్పటి నుంచే ప్రజలు నీటి కోసం రోడ్ ఎక్కుతున్నారు. ఆదివారం అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని ముత్తునూరు గ్రామ పంచా యతీ పరిధిలో నీటి సమస్యతో చాలా ఇబ్బందిగా ఉందని గ్రామ సర్పంచ్ రిట్టే విట్టల్ గ్రామ మహిళలతో రోడ్ ఎక్కారు. ప్రభుత్వానికి చాలాసార్లు నీటి సమస్య పై న వివరంగా చెప్పడం జరిగిందని, ఎన్నోసార్లు విన్న వించిన కానీ దీనిపైన నేటి ప్రభుత్వం ఎటువంటి సమ స్యను పరిష్కరించకుండా పట్టించుకోవడం లేదని, పరి ష్కారం చేయలేక పోతుందని అన్నారు. రాష్ట్రప్రభు త్వం ప్రజా పాలన అని ప్రజలకు చెప్తుంది, కానీ ప్రజలకు ఉన్న సమస్యలు పరిష్కారం చేయలేకపోతోందని ఆరోపించారు. తన గ్రామంలో నెలకొన్న సమస్యల పైన జిల్లా కలెక్టర్‌కి, ఐటిడిఏ పిఓ కి తెలుపినా స్పందన లేదని వాపోయారు. తమ గ్రామంలో ఉన్న టీఎస్ డ బ్ల్యూ ఆర్జె సి పాఠశాల లో దాదాపుగా 620 మంది ఆ దివాసి బాలికలు చదువు కుంటున్నారని, అక్కడ స మస్యలు కూడా అదే విధంగా ఉన్నాయని, ఐటీడీఏ పిఓ, జిల్లా కలెక్టర్ పాఠశాలని సందర్శించారని కానీ ఆ పాఠశాలలోని ఇప్పటి వరకు ఎటువంటి సమస్యలు తీర్చ



లేదని అన్నారు. కానీ ఆపాఠశాలలో ఇప్పటివరకు ఎటువంటి సమస్యలను పరిష్కారం చేయడం లేదని, చాలాసార్లు వివరంగా విన్న పించిన కూడా పాఠశాలలో పిల్లలకు స్నానం చేయడానికీ నీళ్లు లేవని, పిల్లలకు తినడానికిని డైనింగ్ హాల్ కూడా లేదని, పిల్లలు పలుమార్లు తన వద్దకు వచ్చి సమ స్యలు వివరించారని, కనీ సం ఆటస్థలం కూడా లేదని, పిల్లలు తనదగ్గరకు వచ్చి ఎన్నో సార్లు విన్నవించారని కానీ నేను ఒక సర్పంచ్‌గా ప్రతి విషయంపైన అ ధికారుల దృష్టి కి తీసుకొని పో వడం జరిగిందని, దీనిపైన జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, రాష్ట్ర ప్రభుత్వంలో గాని స్పందన లేదని, దీనిపైన మ న టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు రాలైన తెలంగాణ తల్లీ కవి తక్క ఈ విషయంపై చర్యలు తీసుకొని ముత్తునూర్ గ్రామ సమస్యలు తీర్చితమ గ్రామ భవిష్యత్తు తీర్చిదిద్దాలని సర్పంచ్ కోరారు.

# బీజేపీ, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు




కండువాలు కప్పి స్వాగ తించిన కంది శ్రీనివాస రెడ్డి

పార్టీ బలోపేతం కోసంకృషి చేయాలని పిలుపు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీని వాస రెడ్డి నేతృత్వంలో పా ర్టీలో చేరికలు కొనసాగుతు న్నాయి. ఆదివారం భోరజ్ మండల కేంద్రం నుండి పొట్ట అశోక్, శైలేష్ రెడ్డి, రాజారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు నిమ్మల గజానన్ తో పాటు పలువురు బీజేపీ, బీ ఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్ర మంలో కంది శ్రీనివాస రెడ్డి వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. భోరజ్ మండల అభివృద్ధి కోసం నిత్యం కష్టపడే గజానన్ ఇతర నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితు




లై పార్టీలోకి చేరికలు జరుగుతు న్నాయన్నారు. అందరూ సోషల్ మీడియాలోయాక్టివ్‌గా ఉండాలన్నారు. గ్రామాలలో పార్టీ ని మరితం పటిష్ట పరిచేందుకు ఈ చేరికలు ఎంతో దోహదపడతాయ న్నారు. పార్టీ శ్రేణులు ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. అంతా కలిసి పార్టీని మరింతగా బలోపేతం చేసుకుందామని, వచ్చే ఎన్నికల నాటికి తిరుగులేని శక్తిగా మార్చుకుందామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, నాయకులు శాంతన్‌రావు భోరజ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్

సమావేశం లో పాల్గొన్న ఎం డోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్, జాయింట్ కన్వీనర్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ లోని అబిడ్స్ లోని స్నాతక భవనం లో గో సమ్మాన్ ఆహ్వాన అభియా న్ ఆధ్వర్యంలో గోవుకు గౌ రవం,గో సేవా, రక్షణ కొరకై సంకల్ప గా ముందుకు సాగాలని సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ జిల్లా నుం డి బీజేపీ తెలంగాణ ఎండో మెంట్ సెల్ ఆదిలాబాద్ జి ల్లా కన్వీనర్ బోస్లే దశరథ్ పటేల్, జాయింట్ కన్వీనర్ బొజ్జవార్ వీర నందయ్య, గోమాత జిల్లా బాధ్యులు వంశీ, గిరి తదితరులు పా ల్గొన్నారు.



# గ్రామస్థాయిలో కొత్తగా ఏర్పడిన జన తెలంగాణ పార్టీని బలోపేతం చేస్తాం

**రాష్ట్ర నాయకులు లంకా పాపిరెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో కొత్త గా ఆవిర్భవించిన జన తెలంగాణ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్ట పరుస్తామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు లంక పాపిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో జన తెలంగాణ పార్టీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. జన తెలంగాణ పార్టీ నాయకులులంక పాపిరెడ్డి బాల్నే అజయ్ బండి దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఇందులో పలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు విద్యార్థి యువజన కార్మిక కర్షక మహిళా సంఘాల నాయకులు పా ల్గొని, కొత్తగా ఏర్పడే పార్టీ కి సూచనలు, సలహలు చేశారు. ఈ సందర్భంగా లంక పాపిరెడ్డి మాట్లాడుతూ నిబ్బతతో ప్రజల వద్దకు వెళుతున్నారని, స్థానిక సమస్య లు, ప్రజల సమస్యలు పై పోరాడుతామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు జిల్లాల సమావేశాలు జరిపి, అదహక్ కమిటీలు వేశామని, ఎస్ఐ ఆర్ పూర్తి అయిన తర్వాత పార్టీని రిజిష్టర్ చేస్తామన్నారు. కొత్త గా తాము పెట్టే పార్టీ కి మద్దతు ఇవ్వాలన్నారు. జిల్లాలోపర్యటనలొ వచ్చే



సలహాలు తీసుకుంటామన్నా రు. రాష్ట్ర స్థాయి సమావేశంలో పార్టీని ప్రకటిస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లా కమిటీ టెకం మోతీరామ్ అలియాస్ విజయ్ గద్దల శంక ర్, గంగాదర్, దివాకర్, సాకారం, బడుగు రాజేశ్వర్, సుధాకర్ మారుతి, దేవు రావు సత్యం కోవా స్వరూప తదితరులను ఆడహక్ కమి టీ నీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నరాల రమణయ్య, బొల్లారం బాబన్న, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజమల్లు, రంగన్న, కొడప దప సోనేరావు, ఏడెల్లు, వీరన్న, సిడాం రామకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.



--------ఎస్సై గోపతి సురేష్.



**లక్షెట్టిపేట, అక్టోబర్ 04(ప్రజాజ్యోతి):** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గోపతి సురేష్ అన్నారు. విద్యార్థినిలకు భవిష్యత్తుపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఆదివారం స్థానిక పీఎం సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై గోపతి సురేష్ హాజరై మాట్లాడుతూ... సైబర్ నేరాల నివారణ, బాలికల భద్రత, ఆత్మహత్యా ప్రవృత్తుల నివారణ, మూఢనమ్మకాల నిర్మూలన మరియు మెరుగైన భవిష్యత్తు నిర్మాణం అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, తగు ఉదాహరణలతో విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా వినియోగించాలని, బాలికలు వ్యక్తిగత రక్షణ, మానసిక ధైర్యంతో ఉండాలని సూచించారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, ఎటువంటి సమస్య ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోలీసులను సంప్రదించాలని తెలిపారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ, సానుకూల దృక్పథంతో విద్యాభ్యాసంపై దృష్టి సారించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, పాఠశాల ప్రిన్సిపల్ రమాకళ్యాణి, ఉపాధ్యాయులు రజిత, సాధిక, పల్లవి, అంజలి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి శాలువా సత్కారం

**దుర్గం సందీప్‌ను సత్కరించిన సెంటర్ కమిటీ**

**ఆసిఫాబాద్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి** ఎస్ఎస్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన దుర్గం సందీప్‌ను ఆసిఫాబాద్ సెంటర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దుర్గం సందీప్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. దుర్గం సందీప్



సేవా ప్రయాణం విజయవంతంగా కొనసాగాలని శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సెంటర్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభ్యాస గురుకులం లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఇండియా యోగ జోనల్ పోటీలు ప్రారంభం




**సోన్, అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):** సోన్ మండల కేంద్రంలోని అభ్యాస గురుకులంలో జోనల్ లెవెల్ యోగసెలెక్షన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమరం భీమ్ ఆసిఫాబాద్ యోగ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీ లలో అండర్ 14,అండర్ 17 ట్రెడిషనల్, రితామిక్ సోలో, రితమిక్ డబల్,ఆర్టిస్టిక్ సోలో, ఆర్టిస్టిక్ డబల్ విభాగంలలో పోటీ లు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంనికి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఇండియా సెక్రెటరీ రాథోడ్ లక్ష్మన్, యోగ నేచురో పతి డాక్టర్ అన్నపూర్ణ,పీడీలు ఇమ్రాన్, దర్శనం దేవేందర్, త్రివే ణి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్, యోగ కోచ్ ప్రదీప్, మ ల్లేష్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విధార్థులు పాలొగొన్నారు

## 9న ఆర్టీసీ గుర్తింపు సంఘ ఎన్నికలు

**కంది శ్రీనివాస రెడ్డిని కలిసిన నాయకులు, కార్మికులు**

**కాంగ్రెస్ మద్దతిస్తున్న అభ్య ర్థులను గెలిపించాలని కంది శ్రీనివాస రెడ్డి పిలుపు**

**బాణం గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి)** టీజీఎస్ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ ద్దతు ఇస్తున్న టీడబ్ల్యూ యూ, ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఐ ఎన్టీయూసీ మిత్రపక్షాల అభ్య ర్థులను గెలిపించాలని ఆది లాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఆర్టీసీ నాయకులు ఆదివారం కంది శ్రీనివాస రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో క లిసి మద్దతు కోరారు. ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న టీజీ ఆర్టీసీ గుర్తింపు యూనియ న్ ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటేయాలని కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న మిత్రపక్షా ల కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా ఆర్టీసీ కార్మి కులకు కంది శ్రీనివాస రెడ్డి విజ్ఞప్తి చేశారు. క్లాస్– క్లాస్‌కు సంబంధించిన రెండు ఓట్లను కూడా బాణం గుర్తుకే వేయాలని కోరారు. ఆర్టీసీకి సంబంధించిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందని, సంస్థను లాభాల బాట పట్టించేందుకు చర్యలు చేపట్టిందని కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియపై కూడా ప్రభుత్వం చర్యలు చే పడుతోందని ఆయన తెలి పారు. నేడు నిర్వహించే కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మద్దతు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు మునిగెల నర్సింగ్, నాయకులు దేవిదాస్ చారి, ఆర్టీసీ సంఘ నాయ కులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సహకార సంస్థలో "వివక్ష"

**కాసులకు కక్కుర్తి పడుతు న్న అధికారులు**

**ఉన్నతాదికారుల శోకాజ్ నో టీసులు, ఆదేశాలు బే ఖాత రు**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి )** ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా లోని గిరిజన సహకార సంస్థ లో అధికారులు ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాసులకు కక్కుర్తి పడి పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలు, ఉత్తర్వులు సైతం బేఖాత రు చేస్తూ వాటిని చెత్తబుట్టలో పడేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. అర్హులకు మొండి చేయిచూ పుతూ అనర్హులకు పెద్దపీట వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక ఇంచార్జిగా ఉన్న ఒక ఉన్నతాధికారి సంస్థను మొత్తం గుప్పిట్లో పెట్టు కుని తన ఆధిపత్యాన్ని చాటుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆఅధికారి తనకు ఉన్న అధికారంతో ఉన్నతాది కారులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అవినీతి అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటు న్న వారికి పెద్దపీట వేస్తూ ఎలాంటి మచ్చలేని వారికి అన్యాయం చేస్తున్నారని బహిరంగంగా ఉద్యోగస్తులు ఆరోపిస్తున్నారు. ఇచ్చోడ గిరిజన సహకార సంస్థ బ్రాంచ్‌లో గతంలో మేనేజర్‌గా పని చేసిన గులాబ్ సింగ్ గత సర్పంచ్ ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంగించి నేరడి గొండలో కొందరు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను కలిసి నాయకులతో పాటు పార్టీ కండువా కప్పు కున్నారు. కొందరు నాయకులు అధికారులకు ఫిర్యాదు చేయడం, జిసిసి చైర్మన్ గా ఉన్న సీతారాం ఆయనపై చర్యలు తీసుకోవాలని ఉన్న తాధికారులకు సిఫారసు చేశాడు. దీంతో అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చే శారు. మూడు రోజుల్లోగా సమాధానమివ్వాలని నోటీసులో పేర్కొన్నారు. ఈ నోటీసుకు సక్రమంగా సమాధానం ఇవ్వని కారణంగా ఆయనపై సస్పెన్షన్ వేటు వేయాల్సి ఉండగా కేవలం బదిలీ చేసి చేతులు దులుపుకున్నారు. ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ కార్యాలయానికి అటాచ్ చేస్తూ బదిలీ చే శారు. మేనేజర్ స్థానంలోనే ఆయనను కొనసాగించారు. అనతి కాలంలోనే అక్కడి నుంచి జన్నారం బ్రాంచ్ కు మేనేజర్‌గా బదిలీ చేశారు. అప్పటికే ఇద్దరు ఆది వాసి గిరిజన ఉద్యోగులు అక్కడ పదోన్నతి కోసం వేచి చూస్తున్నారు. అర్హులైన ఆదివా సి తెగకు చెందిన వారికి మే నేజర్ పోస్ట్ ఇవ్వాల్సి ఉండ గా రీమార్క్ ఉన్న గులాబ్ సింగ్ కు తిరిగి అదే స్థానం కల్పించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. అంతేకాకుండా గులాబ్ సింగ్‌ను మళ్లీ అనతి కాలంలోనే ఆదిలాబాద్ బ్రాంచ్ మేనేజర్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత కాలం నుంచి ఆదివాసి ఉద్యోగులై న పెందూర్ జంగు, కొట్నాక్ జంగులకు పదోన్నతి కల్పిస్తూ ఈ మేనేజర్‌గా అవకాశం కల్పించాల్సి



ఉండగా వారికీ కాదని రిమార్క్ ఉన్న గులా బ్ సింగ్ కు పనిష్మెంట్ ఇ వ్వాల్సింది పోయి అదేస్థానం ను మళ్లీ కల్పించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం మవుతున్నాయి. ఆదివాసి గిరిజన ఉద్యోగులకు తీరని అన్యాయం జరిగింద ని వారు ఆరోపిస్తున్నారు. గులాబ్ సింగ్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ డివిజన్ మేనేజర్ కు రాష్ట్ర ఉన్నతాదికారి నుంచి ఆదేశాలు కూడా వచ్చినట్లు తెలిసింది. గులాబ్ సింగ్ మేనేజర్ పై చర్యలకు అప్పటి సంస్థ చైర్మన్ కొట్నా క్ తిరుపతి కూడా సిఫార్సు చేసినట్లు తెలిసింది. తక్షణమే ఆమేనేజర్ పై చర్యలు తీసు కోవాలని ఉట్నూర్ డివిజనల్ మేనేజర్‌కు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) నుంచి షోకాస్ నోటీసులు జారీ అయినట్లు తెలిసింది. అయితే వాటిని తుంగలో తొక్కిపెట్టి సంస్థ ఎండికి ఏ మాత్రం సమాచారం లేకుం డానే గులాబ్ సింగ్ ను ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారితో ఆదిలాబాద్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేయించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా సిరికొండడి ఆర్ డిపోకు చెందిన మహి ళా సేల్స్ మెన్ మహిళా ఉద్యోగి ఆమె విధులు భర్తతో కొనసాగిస్తుండగా అనేక పిర్యాదులు వెళ్లినా వాటిని కప్పిపుచ్చినట్లు తెలిసింది. సేల్స్ మేన్ భర్త ఆనందరావు బియ్యం కొరకు వచ్చిన ఒక ఆదివాసీ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా లైంగిక దాడికి యత్నించినట్లు ఫిర్యాదులు వె ళ్లడంతో సిరికొండ పోలీస్ స్టేషన్ లో కేసుసైతం నమో దయింది. దీనిపై ఆదివాసి సంఘాల్లో పెద్ద ఎత్తున దుమారం లేవడం వల్లభార్య కు బదులుగా భర్త విధులు నిర్వహించడం పట్ల ఆమెను తక్షణమే విధుల నుండి తొలగిస్తున్నట్లు అప్పట్లో అ ధికారులు ప్రకటించారు. అ యినప్పటికీ అవి కేవలం ప్ర కటనకే పరిమితమయ్యా యి. తిరిగి యధావిధిగా ఆ మెను అనతి కాలంలోనే ఇతర ప్రాంతానికి బదిలీ చే సి అదే పోస్టులో కొనసాగి స్తున్నారు. ఆమె పై సస్పెన్ష న్ వేటు




వేయాల్సి ఉండగా ఎలాంటి చర్యలు తీ సుకో కుండా యధావిధిగా విధులు అప్పగించడం పట్ల పలు అను మానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల ఆదిలా బాద్ కు చెందిన ఓఆదివాసి గిరిజన తెగకు చెందిన వ్యక్తి మెస్రం ఇస్తారి ఆదిలాబాద్ బ్రాంచి లో మేనేజర్ గా కొన సాగుతుండగా ఆయన పై కక్ష గట్టి ఓ ప్రవేటు కేసులో ఇరికించి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా విధుల నుంచి తప్పించి సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఇటీ వల ఓ ఉన్నతాధికారి సం స్థను తప్పుదోవ పట్టించి గి రిజన వసతి గృహాలకు, పా టశాలలకు సంస్థ ద్వారా నకిలీ కారం పొడి సరఫరా చేయించి లక్షలాది రూపా యలు దండుకున్నాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వే ళ్ళు వెత్తాయి. అంతేకా కుం డా ఈ ఘటన పై ఆదివాసి గిరిజన సంఘాలు పెద్ద ఎ త్తున ఆందోళనకు సిద్ధం అయి ఆ ఉన్నతాది కారి పై చ ర్యలకు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆసంస్థ ఎండి మూడు రోజుల్లోగా సమా ధానమివ్వాలని షో కాస్ నోటీసులు జారీ చేశారు. ఇప్ప టివరకు కూడా ఆఅధికారి శోకాజ్ నోటీసులకు ఇప్పటి వరకు కూడా ఎలాంటి సమాధానం పంపనట్లు తెలిసింది. సంస్థలో లంబాడా–ఆదివాసి ఉద్యోగుల మధ్య వివక్ష పెద్ద ఎత్తున కొనసాగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నా యి. ఆదివాసి గిరిజనులకు చెందిన ఉద్యోగులకు పదో న్నతులు కల్పించడంలో వి వక్ష చూపుతున్నారని, లంబాడ తెగలకు చెందిన ఉద్యోగులకు తక్షణమే పదో న్నతులు కల్పిస్తూ ఉద్యోగంలో ఎలాంటి రీమార్కులు వచ్చినా వెసులుబాటు క ల్పిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏళ్ల తరబడి ప దోన్నతుల కోసం ఎదురు చూస్తున్న ఆదివాసి గిరిజన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించలేకపోతున్నారని ఆరోపిస్తున్నారు. తక్షణమే పాలకులు, ఉన్నతాధికారులు ఈ గిరిజన సహకార సంస్థపై దృష్టి సారించాలని, వె ల్లువెత్తుతున్న ఆరోపణల పై నిగ్గు తేల్చాలని కోరుతు న్నారు.

# బూరుగూడలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**ఆసిఫాబాద్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని బూరుగూడ గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్‌––ఎంఎస్పీ కొమురంభీం జిల్లా ఇన్‌చార్జి గుంట థామస్ మాదిగ పిలుపుతో కమిటీల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి పిట్టల సత్యనారాయణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో సమానత్వం సాధించే దిశగా ఉద్యమాన్ని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.నూతన కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి. అధ్యక్షుడిగా కిలారి సంతోష్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బత్తుల సంజయ్, అధికార ప్రతినిధిగా కొత్తపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా బూడిద శ్రీధర్, జంజిరాల రాజేష్, కొంపెల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శిగా బూర్లె సతీష్, కార్యదర్శులుగా బొచ్చుకే నీలకంఠ్, బామ్మెర గురు, ప్రచార కార్యదర్శిగా బొలారి నరేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొమ్మన గోపాల్ మాదిగ, బొమ్మిన శంకర్ మాదిగ, బొమ్మల నరేష్ మాదిగ, బొమ్మిన వెంకటేష్ మాదిగతో పాటు మహిళలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జయహో రేవంతన్న.. బంబారా టు హైదరాబాద్!

**ఆరు హామీల అమలుకు కృతజ్ఞతగా పాదయాత్ర**

**రేవంత్‌రెడ్డి నాయకత్వానికి మద్దతుగా ఐదుగురి అడుగులు**

**ఆసిఫాబాద్ అక్టోబర్ 4:ప్రజా జ్యోతి** ఇచ్చిన హామీల అమలుకు కృతజ్ఞతగా, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలనే ఆకాంక్షతో కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబారా గ్రామానికి చెందిన ఐదుగురు కాంగ్రెస్ అభిమానులు హైదరాబాద్ బాట పట్టారు. బంబారా నుంచి సీఎం క్యాంప్ ఆఫీస్ వరకు చేపట్టిన మహా పాదయాత్ర కొనసాగుతోంది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి మద్దతుగా, సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తరించాలనే ఆకాంక్షతో పాదయాత్ర చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీల్లో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత కార్యక్రమాలను ప్రభుత్వం 'అభయహస్తం'గా పేర్కొంటోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి వంటి కార్యక్రమాలు అమలులోకి వచ్చినట్లు పాదయాత్రికులు పేర్కొన్నారు.

**ఐదుగురి అడుగులు.. ఒకే ఆకాంక్ష**

బంబారా గ్రామానికి చెందిన ఝాడే కిశోర్, కోబ్రాగాడే వసంత్, రత్నం రామారావు, శనిగారపు వినోద్, చునార్కర్ రాజేశ్వర్ పాదయాత్రలో పాల్గొంటున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలని, ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని వారు కోరుతున్నారు.

**ఎమ్మెల్యే ఆదేశాలతో మద్దతు**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వాహకులకు మద్దతు తెలిపారు. టీపీసీసీ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ కాంపెల్లి సతీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గద్దల కుమారస్వామి తదితరులు పాదయాత్రికులను అభినందించారు.

**హైదరాబాద్ వైపు అడుగులు**



ప్రజలకు ఇచ్చిన హామీలు మరింత మందికి చేరాలని, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలని కోరుతూ పాదయాత్ర చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. రేవంత్‌రెడ్డి నాయకత్వం కొనసాగాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ జెండాలతో నినాదాలు చేస్తూ ఎండను లెక్కచేయకుండా హైదరాబాద్ వైపు అడుగులు వేస్తున్నారు.

## మార్లవాయి గ్రామాన్ని సందర్శించిన ప్రముఖ రచయిత అల్లం రాజయ్య







**హైమన్‌డార్ఫ్--బెట్టి ఎలిజబెత్ దంపతులకు నివాళులు**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి)** ప్రముఖ కవి, రచయిత, కొమురం భీం నవల రచయిత అల్లం రాజయ్య తన మిత్ర బృందంతో కలిసి కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆది వాసుల ఆత్మబంధువులు ప్రొఫెసర్ క్రిస్టోఫ్ వాన్ ఫ్యూరర్–హైమన్‌డార్ఫ్, బెట్టి ఎలిజబెత్ దంపతుల, విగ్రహాలకు పూలమాల లు వేసి నివాళులర్పించారు.జల్--జంగల్--జమీన్ హక్కుల కోసం కొమురం భీమ్ సాగించిన వీరోచిత పోరాటాన్ని తనన వల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన వారిలో అల్లం రాజయ్య ప్రముఖులని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కొమురం భీమ్ జీవితం ఆదివాసుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, నాటి సామాజిక పరిస్థితులను రాజయ్య తన రచనల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. హైమన్‌డార్ఫ్ ఆదివాసీ సమాజంపై చేసిన మానవ శాస్త్ర పరిశోధనలు, ఆయన సమర్పించిన నివేదికలు ఆదివాసుల హక్కులు, అభివృద్ధి విధానాల రూపకల్పన లో కీలక పాత్ర పోషించాయని అల్లం రాజయ్య పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఐదవ, ఆరవ షెడ్యూళ్లకు సంబంధించిన ఆదివాసీ హక్కుల పరిరక్షణ, అభివృద్ధి ఆలోచనలకు హైమన్‌డార్ఫ్ పరిశోధ నలు, సూచనలు ఎంతో ప్రాధాన్యత కలిగిన వని గుర్తు చేశారు. కొమురం భీమ్ పోరాట స్ఫూర్తితోనే ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు, హక్కుల కోసం ఉద్య మాలు బలపడ్డాయని అల్లం రాజయ్య అన్నారు. కొమురం భీమ్ త్యాగం ఆదివాసీ హక్కుల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అల్లం రాజయ్య తన రచించిన 'కొమురం భీమ్' హిందీ నవలను మార్ల వాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ కనక ప్రతిభకు బహూకరించా రు. అనంతరం గ్రామపంచాయ తీని సందర్శించి మార్లవాయి గ్రామ చరిత్ర, ఆదివాసీ సంస్కృతి, హైమన్‌డార్ఫ్ దంపతుల సేవలు, కొమురం భీమ్ చరిత్రకు సంబంధించిన వివరాలను తెలు సుకున్నారు.గ్రామ చరిత్రను తెలుసుకునేందుకు మార్లవాయిని సందర్శించిన అల్లం రాజయ్య, ఆయన మిత్ర బృందానికి సర్పంచ్ కనక ప్రతిభ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీ చరిత్ర, సంస్కృతి, వారసత్వా న్ని భవిష్యత్ తరాలకు మ రింత విస్తృతంగా పరిచయం చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏపీఎస్ఓ మల్లయ్య, ఆర్. సత్యనారాయణ, రిటైర్డ్ మే నేజర్ విజయ్ కుమార్, కై లాసం, రిటైర్డ్ ఎస్ఎస్ సూ పరింటెండెంట్ జొన్నక స్వా మి, రిటైర్డ్ ఏపీఎస్ఓ చంద్ర మౌళి, సినిమా దర్శకులు శ్రీరాజ్ కుమార్, మున్నా రాజ్, వేణుగోపాల్, రాజు సత్యనారాయణ, అశోక్‌కు మార్, రవి, రమేష్ బాబు, ఎస్. కె. నజీర్, బుచ్చయ్య, సాగ్రామ్, కిరణ్ కుమార్, కొండ శ్రీమంజు, గ్రామస్థులు మండడి గాగ్గు, కనక వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్ లో లక్ష్మణ చాంద గ్రామవాసి రాజ్ కుమార్ కు స్టేట్ ర్యాంకు

**లక్ష్మణ చాంద, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన ఓస మంజుల,రాజేశ్వర్ కుమారుడైన ఓస రాజ్ కుమార్ ఇటీవల ఎంబీబీఎస్ లో 487 మార్కులతో స్టేట్ ర్యాంక్ ను సాధించి, వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో మెడిసిన్ లో సీటు వచ్చిన సందర్భంగా వారి నివాసంలో రాజ్ కుమార్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం రోజున శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజ్ కుమార్ మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సిరాజుద్దీన్, కల్లెడ భూమన్న, ఓస రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# కురుమ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా నూతన కురుమ యువ చైతన్య జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు గా చెట్కూరి రజినీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్, అంబల సాయి నిఖిల్, జీవియం విఠల్, ప్రధాన కార్యదర్శి చిన్న రవ్వ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల గంగాధర్, నార్ల మల్లేష్ , కోశాధికారి కందూరి ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి అనిల్, కార్యదర్శి రెడ్డి మల్లేష్,చెట్కూరి ప్రణీత, సలహాదారులని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమల హక్కుల కోసం పోరాడాలని విద్యా, ఉపాధి ,రాజకీయంగా ఎదగాలని అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలతో పనిచేయాలని వారి వారసత్వని కొనసాగించాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటె రవి కుర్మా, కన్వీనర్ కొండే శ్రీకాంత్ కురుమ వ్యవస్థాపకులు చెట్టె భాస్కర్, గంగాధర్, గర్గుల బాబు, ధరణి శ్రీను, కొండ మధు కురుమ సభ్యులు పాల్గొన్నారు.

# కవల శిశువుల వైద్యానికి రూ.45,400 ఆర్థిక సాయం

**బీద కుటుంబానికి అండగా నిలిచిన సమాజ సేవకుడు సీతలే రమేష్**

**బీర్కూర్ :** వర్ని మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన తిప్పరాం ఆనంద్ గౌడ్ కవల పిల్లలు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సమాజ సేవకుడు, సేవా కార్యక్రమాల్లో ముందుండే సీతలే రమేష్ స్పందించి ఆర్థిక సహాయం అందించారు. జలాల్పూర్ గ్రామానికి చెందిన స్నేహితులు సీతలే రమేష్‌కు విషయం తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించారు. తన వాట్సాప్ స్టేటస్ ద్వారా విషయం తెలియజేసి దాతల నుంచి నిధులు సేకరించారు. అనంతరం జలాల్పూర్ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ బంధువులకు రూ.45,400 నగదును అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తనవంతు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న సీతలే రమేష్‌ను గ్రామస్తులు అభినందించారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సమాజ సేవకుడు సీతలే రమేష్‌తో పాటు బుర్థా శంకర్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా సీతాయిపల్లి

**దుర్గామాత ఉత్సవాలకు ముస్లిం సర్పంచ్ రూ.15 వేల విరాళం**

**గాంధారి :** మతసామరస్యానికి ప్రతీకగా గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామం నిలుస్తోంది. కులమతాలకు అతీతంగా గ్రామస్తులు అన్ని పండుగలను కలిసిమెలిసి నిర్వహించుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో నిర్వహించనున్న దుర్గామాత ఉత్సవాలకు ముస్లిం సోదరుడైన గ్రామ సర్పంచ్ పఠాన్ అంజద్‌ఖాన్ ఆర్థిక సహాయం అందించి సోదరభావాన్ని చాటుకున్నారు.నవజవాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విగ్రహ ఏర్పాటు నిమిత్తం గ్రామ సర్పంచ్ పఠాన్ అంజద్‌ఖాన్ స్వయంగా రూ.15 వేల ఆర్థిక విరాళాన్ని అందజేశారు.మతాలతో సంబంధం లేకుండా గ్రామంలో నిర్వహించే పండుగలకు సర్పంచ్ అంజద్‌ఖాన్ అందిస్తున్న సహకారాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగలను నిర్వహించుకోవడం ద్వారా గ్రామంలో మతసామరస్యం, సోదరభావం మరింత బలపడుతోందని గ్రామస్తులు పేర్కొన్నారు.దుర్గామాత

## సిర్పూర్(టి) పోలీసుల కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు

**ఏఎస్ఐ,రాములు, పిసి శరత్ కుమార్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ లో భాగంగా**

**ఏలాంటి అనుమతి పత్రలు లేకుండా పారిగాం నుండి కర్జేపల్లి వైపు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ టీఎస్ 20 టి 5031, ట్రాలీ టీఎస్ 20 టి 5030 పట్టివేత:**

**ట్రాక్టర్ ట్రాలీని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నాం:**

**సిర్పూర్(టి) ఏఎస్ఐ పి. రాములు:**



**అక్టోబర్4,సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) పోలీసులకు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు ఏఎస్ఐ,పి,రాములు కానిస్టేబుల్ శరత్ కుమార్ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని పారిగావ్ గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో పారిగావ్ నుండి కర్జేపల్లి వైపు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను తనిఖీ చేపట్టగా విచారణ లో భాగంగా ఏ1 ట్రాక్టర్ డ్రైవర్ సుఖదేవ్ వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేవని నిర్ధారించారు. వాహన యజమాని ఏ2 దేవ్గాడే మారుతి సూచన మేరకు పారిగాం వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడించారు.ఇసుకతో పాటు ట్రాక్టర్ ట్రాలీని స్వాధీనం చేసుకొని ట్రాక్టర్ డ్రైవర్ ఏ1 సుఖ్దేవ్ కు పరమైన చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ,పి.రాములు తెలిపారు.

# హనుమంతుడే కాపాడాడు

**హైదరాబాద్ :** దుబాయ్ విమానంలో జరిగిన హింసాత్మక ఘటనలో వీరోచితంగా పోరాడి, గాయపడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్ ను ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. యూఏఈలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మచ్చర్ తో మోదీ వీడియో కాల్ లో మాట్లాడారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాక్ పిట్ లో తనకు ఎదురైన పరిస్థితిని మచ్చర్ ప్రధాని మోదీకి వివరించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో చూపించిన సమయ స్ఫూర్తి, ధైర్యం అభినందనీయం. మీ ప్రాణం కంటే ప్రయాణికుల భద్రత కోసం పోరాడిన మీరు ఎందరికో స్ఫూర్తిదాయకం. త్వరగా కోలుకోవాలని యావత్ భారత్ ప్రార్థిస్తోంది. భారతీయులు ఇతరుల ప్రాణాలు తీసేవారు కాదు. ఇతరులను రక్షించడం కోసం తమ ప్రాణాలను కూడా ఫణంగా పెట్టడానికి సిద్ధపడతారని మన దేశం ఇప్పుడు గర్వంగా చెప్పుకుంటుంది" అని స్మిత్ తో మోదీ అన్నారు.మరో వైపు ప్రధాని మోదీయే నేరుగా ఫోన్ చేయడంపై కెప్టెన్ స్మిత్ మచ్చర్ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా మచ్చర్ మాట్లాడుతూ "మీరు నాకు అత్యంత ఆరాధనీయులు. మీ నుంచి ఫోన్ రావడం గర్వంగా వుంది. కలలో కూడా నేను ఊహించలేదు. అనుకోని పరిస్థితులు, విపత్కర పరిస్థితుల్లో హనుమాన్ చాలీసా పఠిస్తా. కాక్ పిట్ లో ఘర్షణ సమయంలోనూ హనుమాన్ చాలీసాయే పఠించా. ఆ సమయంలో నేను గాయపడినా, ఆలోచించలేదు. ఎవరి ప్రాణాలూ పోవద్దని మాత్రం దేవుడ్ని ప్రార్థించా. నేను ఎలాగైనా లేవాలి. లేదంటే నాతో పాటు అందరూ మరణిస్తారని గట్టిగా భావించా" అంటూ మోదీకి వివరించారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాలికల అండర్ 17 జోనల్ క్రికెట్ సెలక్షన్స్



**నిర్మల్ ,(లక్ష్మణ చాంద) అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అండర్ 17 జోనల్ లెవెల్స్ బాలికల క్రికెట్ సెలక్షన్స్ ఆదివారం రోజున నిర్మల్ పట్టణంలోని కొండాపూర్ గ్రామంలోని లక్కీ క్రికెట్ అకాడమీ గ్రౌండ్లో జరిగినది. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన బాలికలను ఈ సెలక్షన్స్ ద్వారా వారిని ఎంపిక చేశారు. ఈ సెలక్షన్ కమిటీలో ఎస్ టి ఎఫ్ సెక్రెటరీ లక్ష్మణ చాంద మాజీ డి ఓ ఎస్ ఓ శ్రీనివాస్, ఆదిలాబాద్ మాజీ ఎస్ టి ఎఫ్ సెక్రెటరీ కాంతారావు, పి డి దేవేందర్, లక్కీ క్రికెట్ అకాడమీ కోచ్ సుదర్శన్, వారితో పాటు పలువురు పీడీలు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల పర్యటన



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నెల అక్టోబర్ 5, 6 తేదీల్లో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో పర్యటించనున్నారు.

**నేడు అక్టోబర్ 5, సోమవారం -- నిర్మల్ జిల్లా**

ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లా రెవెన్యూ, హౌసింగ్, ఇన్ఫర్మేషన్ పబ్లిక్ రిలేషన్స్ శాఖలకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం లో పాల్గొంటారు.సాయంత్రం 4:00 నుంచి 8:00 గంటల వరకు నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరి స్తారు.

**రేపు అక్టోబర్ 6, మంగళవారం -- ఆదిలాబాద్ జిల్లా**

ఉదయం 8:30 గంటలకు నిర్మల్ ఐడిఓసి నుంచి ఉట్నూర్ మండలం మత్తడి గూడ గ్రామానికి రోడ్డు మార్గంలో బయలుదేరుతారు.ఉదయం 10:00 నుంచి 11:00 గంటల వరకు మత్తడి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్య క్రమంలో పాల్గొంటారు. 11:10 నుంచి 11:40 గంట ల వరకు ఉట్నూర్ లోని గోండ్ రాజా కోట వద్ద అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. 12:10 నుంచి 12:25 గం టల వరకు ఇంద్రవెల్లి మం డలానికి చెందిన మిస్ ఎర్త్ వాటర్ ఇండియా అవార్డు--2026 విజేత ప్రీతి ముండే ని సన్మానిస్తారు. మధ్యాహ్నం 2:00 నుంచి 4:00 గంటల వరకు రిమ్స్ ఆసుపత్రిని పరిశీలిస్తారు. సాయంత్రం 4:30 గంటలకు పెంగంగా గెస్ట్ హౌస్ సమీ పంలోని ప్రజా సేవా భవన్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.4:45 గంటలకు ఆదిలాబాద్ డీసీసీ కార్యాలయం లో కొద్దిసేపు బస చేస్తారు.